మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 160
పేజీలు : 4

సోమవారం 05 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ







# వెనిజులా పని అయిపోయింది
# నెక్స్ట్ మీరే



## కొలంబియా అధ్యక్షుడికి ట్రంప్ వార్నింగ్

- అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోన్న ట్రంప్

**టి మీడియా, జనవరి4,ఢిల్లీ బ్యూరో :**

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికన్ సైన్యం నిర్బంధించి అమెరికాకు తరలించిన నేపథ్యంలో, యూఎస్? అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో దేశాధినేతకు తీవ్ర హెచ్చరికలు పంపారు. కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో కూడా కొకైన్‌ను తయారు చేయించి అమెరికాకు అక్రమ రవాణా చేయిస్తున్నారని ఆరోపించారు. మదురో అరెస్టును లాటిన్ అమెరికా సార్వభౌమత్వంపై దాడి అని, వాషింగ్టన్ చర్యల వల్ల మానవతా సంక్షోభం సంభవిస్తుందని కొలంబియా అధ్యక్షుడు పెట్రో ఆరోపించటంతో ట్రంప్ ఈ హెచ్చరిక చేశారు. కొలంబియా డ్రగ్స్ ఉత్పత్తుల ల్యాబ్‌లపై దాడులు చేస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. పశ్చిమార్ధగోళంలో తమ ఆధిపత్యమే ఉంటుందని తేల్చిచెప్పారు. చుట్టుపక్కల దేశాలన్నీ తమతో సఖ్యతగా ఉండాలని, అవి స్థిరత్వంతో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. మెక్సికో విషయంలోనూ ఏదో ఒకటి చేయనున్నట్లు ట్రంప్ హెచ్చరించారు. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్‌బామ్ మంచి మహిళే అయినా ఆమె తమ దేశాన్ని సరైన గాడిలో పెట్టలేకపోతున్నారని విమర్శించారు. మెక్సికోను డ్రగ్స్ ముఠాలు, కార్టెల్స్ పాలిస్తున్నాయని ట్రంప్ మండిపడ్డారు. అమెరికా సైన్యాన్ని పంపించి కార్టెళ్లను ఏరివేయాలా అని షీన్‌బామ్‌ను తాను చాలాసార్లు అడిగానని, కానీ ఆమె వద్దని చెబుతోందని ట్రంప్ అన్నారు. అటు క్యూబా తమ తదుపరి లక్ష్యం అవుతుందని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో హెచ్చరించారు. ఇప్పుడు తాను ఒక వేళ క్యూబాలో ఉంటే తీవ్రంగా ఆందోళన చెందుతూ ఉండేవాడినని వివరించారు.

**అమెరికా దురాక్రమణకు పాల్పడుతోంది**

అమెరికా వెనెజువెలా అధ్యక్షుడు మదురోను, అతని భార్యను బంధించడాన్ని క్యూబా, కొలంబియా, మెక్సికో తీవ్రంగా ఖండించాయి. ఆ దేశంపై యూఎస్ నిర్వహించిన దాడులు కచ్చితంగా దురాక్రమణ కిందకే వస్తాయన్నాయని పేర్కొన్నాయి. ట్రంప్ చర్యలతో తాము కూడా అప్రమత్తమయ్యామని, వెనెజువెలా సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరిస్తున్నామని కొలంబియా దేశాధ్యక్షుడు గుస్తావో పెట్రో పేర్కొన్నారు. ఈ విషయంపై ఐక్యరాజ్య సమితి, ఓఏఎస్ (ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్) వెంటనే సమావేశం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్న అమెరికా**

లాటిన్ అమెరికా దేశాలు ఎప్పటి నుంచో అమెరికా సైనిక జోక్యాన్ని ఎదుర్కొంటున్నాయి. ఫిడెల్ కాస్ట్రోను పడగొట్టే లక్ష్యంతో క్యూబా బహిష్కృతుల నేతృత్వంలో జరిగిన 1961 బే ఆఫ్ పిగ్స్ దండయాత్రలోనూ అమెరికా పాత్ర ఉంది. అయితే అది విజయవంతం కాలేదు. ట్రంప్ రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత మాటవినని దేశాలను ఆర్థిక ఆంక్షలతో దారికి తెచ్చుకుంటున్నారు. కెనడాను సైతం తమ దేశంలో 51 రాష్ట్రంగా మారాలని సంచలన ప్రకటన చేశారు. డెన్మార్క్‌కు చెందిన గ్రీన్‌లాండ్ కావాలని, పనామాకు చెందిన పనామా కాలువ తమది కావాలని పట్టుబట్టారు. పాలస్తీనాకు చెందిన గాజాను సొంతం చేసుకుంటామని ప్రకటించి వెనక్కితగ్గారు. బలంతోనే శాంతిని స్థాపిస్తామని అంటున్నారు. ట్రంప్ చర్యలను అనేక దేశాలు విమర్శిస్తున్నాయి. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిస్తున్నారని మండిపడుతున్నాయి.

**మదురో చేతికి సంకెళ్లు**

మరోవైపు వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను బంధించిన అమెరికా సైన్యం, న్యూయార్క్ నగరంలోని డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేంద్రానికి (డీఈఏ) ఆయనను తరలించారు. మదురో చేతులకు సంకెళ్ల వేసి ఉన్న వీడియోను విడుదల చేశారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సోషల్? మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ప్రస్తుతం మదురోను న్యూయార్క్?లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్ (ఎండీసీ)కు తరలించనున్నట్లుగా తెలుస్తోంది. అయితే దీనిని అత్యంత అసహ్యకరమైనది, భయానక పరిస్థితులు ఉన్న జైలుగా పిలుస్తారు. ఇక్కడ అపరిశుభ్ర వాతావరణం, సిబ్బంది కొరత, ఖైదీల మధ్య హింస, తరచూ విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు సీఎన్?ఎన్? పేర్కొంది. జైళ్లలో రద్దీ తగ్గించేందుకు 1990లలో ఈ కేంద్రాన్ని నిర్మించారు.




## సంక్రాంతి బంఫర్ ఆఫర్

### ప్రజల ఖాతాల్లో రూ.3000 జమ

**టీ మీడియా,జనవరి 4,చెన్నై :**

పొంగల్ కానుకగా తమిళనాడు ప్రభుత్వం బంఫర్? ఆఫర్?ను ప్రకటించింది. రేషన్?కార్డు కలిగిన ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.3000 నగదు జమచేయనున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వం ప్రకటించిన ఈ కానుకతో దాదాపు 2.22 కోట్ల మంది రేషన్?కార్డు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. సాధారణంగా తమిళనాడులో ప్రతి సంవత్సరం పొంగల్? పండగ సందర్భంగా ఆడవాళ్లకు చీరలు, మగవారికి దోవతులు, రూ.2000 నుంచి రూ.2500 వరకు నగదు అందిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కొన్ని సంవత్సరాల నుంచి అందించడం లేదు.

**సంబరాలను ఘనంగా జరుపుకోవాలి**

సీఎంతమిళనాడులో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, అక్కడి ప్రభుత్వం ప్రజలకు పొంగల్? కానుకతో పాటు నగదు కూడా అందించనుందని ఇదివరకు ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వం ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకోవాలని తమిళనాడు ప్రభత్వం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. అయితే శ్రీలంక తమిళ పునరావాస శిబిరాల్లో నివసిస్తున్న కుటుంబాలకు కూడా ఈ ప్యాకేజీ వర్తించనుంది. దీని ద్వారా కిలో బియ్యం, కిలో చక్కెర, చెరకు గడలను ప్రభుత్వం అందించనుంది.

**జనవరి 8 నుంచి టోకెన్ల పంపిణీ**

కాగా, పొంగల్? కానుకగా ప్రజలకు అందించే చీరలు, దోవతీలు అన్ని జిల్లాలకు ఇప్పటికే చేరుకున్నాయి. పొంగల్?కు ముందే రేషన్? షాపుల ద్వారా ప్రజలకు వీటిని అందజేయాలని

మిగతా 3లో..

## వెనిజులాలో పరిస్థితులు ఆందోళనకరం

- ప్రజల శ్రేయస్సు, భద్రతకు మా మద్దతు
- నిశితంగా పరిశీలిస్తున్నామని విదేశాంగ శాఖ వెల్లడి

**టి మీడియా, జనవరి4,ఢిల్లీ బ్యూరో:**




వెనెజువెలాలో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని భారత్ తెలిపింది. అమెరికా దాడులు, తదితర పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొంది. వెనెజువెలా ప్రజల శ్రేయస్సు, భద్రతకు భారత్ తన మద్దతు కొనసాగిస్తుందని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో వివరించింది.వెనిజువెలాలో ఇటీవల జరిగిన పరిణామాలు తీవ్రమైన ఆందోళనకు కారణమవుతున్నాయి. పరిస్థితి ఎలా మారుతుందో మేం దగ్గరగా గమనిస్తున్నాం. వెనిజువెలా సంక్షభంలో భాగమైన అన్ని పక్షలు చర్చలు, దౌత్య మార్గాలను ఆశ్రయించాలి. వెనిజువెలా ప్రజల భద్రత, సంక్షమానికి భారత్ మద్దతు ఇస్తోంది. ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొనేలా సమస్యలను సంభాషణల ద్వారా, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని అన్ని పక్షలను కోరుతున్నాంః అని విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. కారకాస్?లోని భారత రాయబార కార్యాలయం ప్రవాస భారతీయులతో సంప్రదింపులు జరుపుతోందని విదేశాంగ శాఖ పేర్కొంది. సాధ్యమైన సహాయాన్ని అందించేందుకు రాయబార కార్యాలయం సిద్ధంగా ఉందని తెలిపింది.

**అనవసర ప్రయాణాలు వద్దు**

భారతీయులకు విదేశాంగ శాఖ హెచ్చరిక జారీ చేసింది. వెనెజువెలాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో, శనివారం కీలక సూచనలు జారీ చేసింది. వెనెజువెలాకు అనవసర ప్రయాణాలు పూర్తిగా నివారించాలని భారతీయ పౌరులను కోరింది. అలాగే ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలను తగ్గించాలని సూచించింది. కారాకాస్‌లోని భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సంప్రదింపుల్లో ఉండాలి తెలిపింది.

**మదురో వెంటనే విడుదల చేయాలి**

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను వెంటనే విడుదల

మిగతా 3లో..

## వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలిగా
# డెల్సీ రోడ్రిగ్జ్

**టి మీడియా, జనవరి4,కరాకస్ (వెనిజులా) :**

వెనిజులాలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. అమెరికా వైమానిక దాడుల అనంతరం, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరస్‌లను అమెరికా ప్రత్యేక దళాలు అదుపులోకి తీసుకున్నాయి. 150 యుద్ధ విమానాలతో నిర్వహించిన ఈ భారీ ఆపరేషన్‌లో 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. అధ్యక్షుడు నికోలస్ మదురో అందుబాటులో లేని ప్రస్తుత సంక్షభ పరిస్థితుల్లో.. వెనిజులా సుప్రీం కోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**మదురో దంపతులను కోర్టులో హాజరుపరుస్తాం : ట్రంప్**

నార్కో టెర్రరిజం (మాదకద్రవ్యాల ఉగ్రవాదం), అక్రమ ఆయుధాలను కలిగి ఉన్నారన్న ఆరోపణలపై మదురో దంపతులను న్యూయార్క్ ఫెడరల్ కోర్టులో హాజరుపరచనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. మదురో దంపతులు తమకు లొంగిపోయారని, ప్రస్తుతం వారు అమెరికా రక్షణ విభాగం అదుపులో ఉన్నారని జనరల్ డాన్ కేన్ వెల్లడించారు.

**తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్**

వెనెజులా పరిపాలనా కొనసాగింపును, సార్వభౌమాధికారాన్ని కాపాడటం కోసం ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను వెనెజులా తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమించడం తప్పనిసరి అయ్యిందని న్యాయస్థానం పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన 56 ఏళ్ల డెల్సీ రోడ్రిగ్జ్, నికోలస్ మదురోకు అత్యంత సన్నిహితురాలు. 1969లో కారకాస్‌లో జన్మించిన ఈమె, విప్లవ నేత జార్జ్ ఆంటోనియో రోడ్రిగ్జ్ కుమార్తె. వృత్తిరీత్యా న్యాయవాది అయిన డెల్సీ, గత దశాబ్ద కాలంలో వెనిజులా రాజకీయాల్లో



కీలక మహిళా నేతగా పేరొందారు. గతంలో సమాచార మంత్రిగా, విదేశాంగ మంత్రిగా సేవలందించిన డెల్సీ రోడ్రిగ్జ్ 2018 నుంచి ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తన సోదరుడు, నేషనల్ అసెంబ్లీ చీఫ్ జార్జ్ రోడ్రిగ్జ్‌తో కలిసి ఆమె మదురో ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. డెల్సీ రోడ్రిగ్జ్ కేవలం రాజకీయాల్లోనే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థపైనా పట్టు సాధించారు. 2024 ఆగస్టులో ఆమెకు చమురు శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. అమెరికా ఆంక్షల నడుమ దేశ ప్రయోజనాలను కాపాడేందుకు ఆమె ఎంతో కృషి చేశారు.



## మదురోను విడిచిపెట్టాలని చైనా డిమాండ్

**టి మీడియా, జనవరి4,బీజింగ్:**

అమెరికా కారకాస్‌పై దాడి చేసి వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను బంధించిన తర్వాత, అతడిని తక్షణమే విడుదల చేయాలని చైనా ఆదివారం యునైటెడ్ స్టేట్స్‌ను కోరింది. cఅధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్య వ్యక్తిగత భద్రతను నిర్ధారించాలని, వారిని వెంటనే విడుదల చేయాలని, వెనిజులా ప్రభుత్వాన్ని కూల్చివేసే చర్యలను ఆపాలని చైనా అమెరికాను కోరుతోందిc అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ దాడిని అంతర్జాతీయ చట్టాన్ని స్పష్టంగా ఉల్లంఘించడమని పేర్కొంది. నికోలస్ మదురో వెనిజులాకు అధ్యక్షుడని డెల్సీ రోడ్రిగ్జ్ శనివారం అన్నారు. సైనిక చర్యలో అరెస్టు చేసిన మదురో విడుదల చేయాలని అమెరికాను డిమాండ్ చేశారు. వేగంగా కదులుతున్న రాజకీయ పరిణామాలతో వెనిజులా అతలాకుతలం అవుతున్నందున, స్పేస్‌ఎక్స్ యాజమాన్యంలోని స్టార్‌లింక్ పరిమిత కాలానికి ఉచిత బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలను అందిస్తున్నట్లు ప్రకటించడంతో బిలియనీర్ ఎలోన్ మస్క్ ఆదివారం వెనిజులా ప్రజలకు మద్దతు తెలిపారు.



## సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక

- సుదీప్ దత్తా, ఎలమరం కరీం, కోశాధికారిగా ఎం.సాయిబాబు

**టి మీడియా, జనవరి4,విశాఖపట్నం :**

సిఐటియు అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సుదీప్ దత్తా, ఎలమరం కరీం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభ ముగింపు రోజు ఆదివారం ఉదయం నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతోపాటు ఉపాధ్యక్షులుగా 13 మందిని, కార్యదర్శులుగా 23 మందిని ఎన్నుకుంది. శాశ్విత ఆహ్వానితులుగా ముగ్గురిని కమిటీ ఎన్నుకుంది. నూతన కార్యవర్గంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురికి చోటు లభించింది. వారిలో సిహెచ్ నరసింగరావు, జి. బేబీ రాణి (ఎపి), ఎ.వి నాగేశ్వరరావు, ఎం.సాయి బాబు, చుక్క రాములు (తెలంగాణ) ఉన్నారు. ఈసారి పదకొండు మంది మహిళలకు కార్యవర్గంలో ప్రాతినిధ్యం లభించింది.

**నూతన నాయకత్వం**

**అధ్యక్షులు :** సుదీప్ దత్తాప్రధాన కార్యదర్శి : ఎలమరం కరీంకోశాధికారిగా : ఎం సాయి బాబు

శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ : ఎ ఆర్ సింధు

**ఉపాధ్యక్షులు :** 1.తపన్ సేన్2. కె. హేమలత (మహిళ)3. టి పి రామకృష్ణన్4. ఎ సౌందర రాజన్5. జె మెర్సికుట్టి అమ్మ (మహిళ)6. అనాది సాహు7. పి నందకుమార్8. డి ఎల్ కరాద్9. మాలతి చిట్టిబాబు (మహిళ)10. కె చంద్రన్ పిళ్లై11. బిష్ణు మహంతి12 చుక్క రాములు13. జి బేబి రాణి (మహిళ)

**కార్యదర్శులు :** 1. స్వదేశ్ దేవ రాయ్2.కశ్మీర్ సింగ్ ఠాకూర్3.జి సుకుమారన్4.డిడి రామానందన్5.ఎ ఆర్ సింధు (మహిళ)6.ఎస్ వరలక్ష్మ (మహిళ)7.మీనాక్ష సుందరం8.ఉషా రాణి (మహిళ)9.మధుమిత బంధోపాధ్యాయ (మహిళ)10. ఆర్ తిరుమాలియన్11.తపన్ శర్మ12.ప్రమోద్ ప్రధాన్13.కె ఎన్ ఉమేష్14.సిహెచ్ నరసింగరావు15.దీపా కె రాజన్ (మహిళ)16.లలిత్ మోహన్ మిశ్రా17.పాలడుగు భాస్కర్18.కెఎన్ గోపీనాథ్19. జియా ఉల్ ఆలం20.శంకర్ దత్తా21.ఎస్ కన్నన్22. జీబన్ సాహా23.సురేఖ (మహిళ)

**శాశ్విత ఆహ్వానితులు :** 1.ఎకె పద్మనాభన్2.మాణిక్ డే 3.ఎవి నాగేశ్వరరావు




# ఉత్తమ్ కట్టుకథలు, రేవంత్ పిట్ట కథలు

- తెలంగాణ నీటి హక్కులు కాపాడిందే కేసీఆర్
- మాజీ మంత్రి హరీశ్ రావు ప్రెజెంటేషన్

**టి మీడియా, జనవరి4, హైదరాబాద్ బ్యూరో :**
శనివారం అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కట్టుకథలు, రేవంత్ రెడ్డి పిట్టకథలు చెప్పారని మాజీ మంత్రి హరీశ్? రావు విమర్శించారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కాంగ్రెస్ అని, తెలంగాణ నీటి హక్కులను కాపాడింది కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వమని నొక్కి చెప్పారు. పీపీటీ ఇచ్చేది రాజకీయాల కోసం కాదన్న ఆయన, ప్రజల కోసం సాక్ష్యధారాలతో వివరిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఃనదీ జలాలు-కాంగ్రెస్ ద్రోహాలుః పేరిట హరీశ్ రావు ప్రెజెంటేషన్ ఇచ్చారు. హైదరాబాద్ సొంత రాష్ట్రంగా ఉండి ఉంటే ప్రాజెక్టులు పూర్తయ్యేవని, తెలంగాణను ఏపీలో కలిపి పాలమూరుకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని హరీశ్? రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో గోదావరి పరివాహక ప్రాంతం 79 శాతం ఉంటే, మనకు ఇచ్చేది 15 శాతమేనని గుర్తు చేశారు. తెలంగాణలో కృష్ణా పరివాహక ప్రాంతం 69 ఉంటే, మనకు వచ్చింది 34 శాతమే అన్నారు. విభజన చట్టంలో కూడా తెలంగాణకు కాంగ్రెస్ ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు.రాష్ట్ర విభజనలో పాలమూరు, డిండి ప్రాజెక్టను చట్టంలో కల్పించకుండా నష్టం చేశారని హరీశ్? రావు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు నంబర్-1 విలన్ కాంగ్రెస్సేనని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చిన రెండేళ్లలోనే కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించి, గోదావరి-బనకచర్లకు రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని దుయ్యబట్టారు. కాళేశ్వరంపై కక్ష కట్టి, పాలమూరుపై పగపట్టారన్నారు. రెండు పిల్లర్లు కుంగితేనే కాళేశ్వరాన్ని పక్కన పెట్టారని ఆక్షపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు ఎందుకు చేయడం లేదు? అని ప్రశ్నించారు.

**ఏడున్నర రెట్లు ఎక్కువగా తెచ్చాం**
పాలమూరుకు కాంగ్రెస్, టీడీపీ చేసిన ద్రోహాలను రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని హరీశ్? రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో కలవక ముందు తెలంగాణలో 16.03 లక్షల ఆయకట్టు ఉందన్నారు. ప్రస్తుతం 48.74 లక్షల ఎకరాల ఆయకట్టును సాధించామని, 2004-14 మధ్య కాంగ్రెస్ 5.71 లక్షల ఎకరాల ఆయకట్టే సాధించిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో 17.24 లక్షల ఎకరాల ఆయకట్టు తెచ్చినట్లు స్పష్టతనిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ఎస్ఆర్ఎస్పీ స్టేజ్-2కు నీళ్లు అందించామన్న ఆయన, కాంగ్రెస్ తెచ్చిన ఆయకట్టు కన్నా ఏడున్నర రెట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అపెక్స్? కౌన్సిల్ కేసీఆర్ ఇచ్చిన లేఖలో మొదటి పేరా చదవకుండా రెండో పేరా చదువుతున్నారని హరీశ్? రావు చెప్పారు. పాలమూరు, డిండి ఎత్తిపోత పథకాన్ని కొనసాగిస్తామని, గోదావరిలో మిగులు జలాలపై కూర్చొని మాట్లాడుకుందామని కేసీఆర్ చెప్పారన్నారు. టెలిమెట్రీ పెట్టాలని 2016లోనే అడిగారన్నారు. అపెక్స్ కౌన్సిల్ డాక్యుమెంట్‌లో కావాల్సింది మాత్రమే రేవంత్‌రెడ్డి చెప్తున్నారని పేర్కొన్నారు. 299 టీఎంసీలకు కేసీఆర్ ఒప్పుకున్నారని రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



**అసెంబ్లీని తప్పుదోవ పట్టించారు**
అసెంబ్లీ సాక్షగా అబద్ధాలు మాట్లాడిన రేవంత్‌రెడ్డి నాలుక కోయాలని హరీశ్? రావు ఘాటు ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనసభను రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టించారన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రమాణం చేసిన దేవుడినే మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. గోదావరి నదిలో నిజాం కాలంలో మనకు దక్కినది 252 టీఎంసీలే అన్నారు. 60 ఏళ్లు గోదావరి నదిలో 265.69 టీఎంసీలు సాధించారన్నారు. బీఆర్ఎస్ హయాంలో 383 టీఎంసీలు సాధించామని చెప్పారు. కాంగ్రెస్, టీడీపీ సాధించిన టీఎంసీల కన్నా ఎక్కువ సాధించినట్లు తెలిపారు. 811 టీఎంసీల్లో 299 టీఎంసీలే నికర జలాలని స్పష్టం చేశారు.తెలంగాణలో కొత్త సాగునీటి ప్రాజెక్టు కట్టాలంటే చాలా అనుమతులు తీసుకోవాలన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా కేసీఆర్ వాటిని అధిగమిస్తూ ప్రాజెక్టులు పూర్తి చేసే ప్రయత్నం చేశారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే కృష్ణా జలాల్లో ఎక్కువ నీళ్లు వాడుకున్నట్లు హరీశ్? రావు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించిన రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని హరీశ్? రావు డిమాండ్ చేశారు. తాను ఇలా మాట్లాడినందుకు తనపై దాడి చేయిస్తారని, అక్రమ కేసులు కూడా పెట్టిస్తారని, ఇవి కాకుండా అవసరమైతే హత్యాయత్నం కూడా చేయిస్తారని అన్నారు. అయినా తాను భయపడబోనని తేల్చి చెప్పారు. వరద బాధితులను పరామర్శించడానికి ఖమ్మం వెళ్తే రాళ్లదాడి చేయించారని ఆక్షపించారు.



# మేకలు, గొర్రెల నుంచి రక్త సేకరణ

**టి మీడియా, జనవరి4, మేడ్చల్ :**
రహస్యంగా మూగజీవాల రక్తం సేకరిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. రక్తం సేకరిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కీసర పీఎస్ పరిధి సత్యనారాయణ కాలనీలో రహస్యంగా మూగజీవాల రక్తం సేకరిస్తుంది ఈ ముఠా. మటన్ షాప్‌లో రక్తం సేకరించి బయటకు తరలిస్తున్నారు. మటన్ షాప్ యజమాని సోనూతో పాటు.. నకిలీ వెటర్నరీ డాక్టర్ సంజయ్ అరెస్ట్ చేశారు. 180 రక్తం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.రాత్రిపూట రహస్యంగా మేకలు, గొర్రెల నుంచి రక్త సేకరిస్తున్నారు నిందితులు. ఆదివారానికి ఒకరోజు ముందు రక్తాన్ని సేకరించిన తర్వాత మటన్ షాప్‌లకు మూగజీవాలను తరలిస్తున్నారు. అనుమతి లేకుండా మూగజీవాల రక్తాన్ని ఎందుకు సేకరిస్తున్నారు?. హ్యూమన్ బ్లడ్ అని రాసి ఉన్న ప్యాకెట్లను ఎందుకు వాడుతున్నారు?. నిబంధనలను, నైతికతను గాలికొదిలేసి బ్లడ్ బిజినెస్ చేస్తున్నారా?,.. ఏడాదిగా గుట్టుచప్పుడు కాకుండా దందా వెనుక ఎవరున్నారు?. రక్తం దందాపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన టవేరా

**టి మీడియా, జనవరి4, జగిత్యాల:**
ఇటీవల చోటుచేసుకుంటున్న బస్సు ప్రమాదాలు ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మెట్‌పల్లి మండలం మేడిపల్లి గ్రామ శివారులో ఆర్టీసీ బస్సును టవేరా ఢీకొట్టింది. మెట్‌పల్లి నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న టవేరా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి టవేరా వెహికల్ నుజ్జునుజ్జైంది. ఈ ప్రమాదంలో టవేరా వాహనంలో ప్రయాణిస్తున్న కోరుట్లకు చెందిన పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. కర్ణాటక లోని గన్గాపూర్ దేవాలయానికి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం..



# 18 నెలల్లోనే బ్రహ్మాండమైన ప్రగతి సాధించాం

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**టి మీడియా, జనవరి4,హైదరాబాద్:**
విజయనగరం జిల్లాలోనిభోగాపురంలోనిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తొలి టెస్ట్ ఫ్లైట్ విజయవంతంగా దిగడంతో ఒక కీలక మైలురాయిని సాధించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఏటీసీ ఛైర్మన్ మరియు ఇతర అధికారులతో కూడిన ఈ విమానం ఢిల్లీ నుండి వచ్చింది. ప్రాజెక్టు డెవలపర్ అయిన జీఎంఆర్ గ్రూప్ ప్రకారం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేయబడుతున్న ఈ విమానాశ్రయం 96 శాతం పూర్తయింది. ఈ విమానాశ్రయం జూన్ 26న ప్రారంభం కానుంది.విమానాశ్రయం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచానికి పంపే వీలు ఉంటుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతెలిపారు.




ఎయిర్ పోర్టు అంటే 2 వేల ఎకరాల్లోని ఇన్ఫ్రాస్ట్రక్చర్ మాత్రమే కాదని తెలిపారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ బలపడానానికి అవకాశం లభిస్తోందని చెప్పారు. 18 నెలల్లోనే ఉత్తరాంధ్రలో బ్రహ్మాండమైన ప్రగతి సాధించామని కేంద్రమంత్రి వెల్లడించారు. మరో నాలుగైదు నెలల్లో విమానాశ్రయం ప్రారంభి. విమానాశ్రయానికి సంబంధించి కీలక అంశాలన్నీ పూర్తయ్యాయని తెలిపారు. టెస్ట్ ఫ్లైట్ ల్యాండైందంటే ప్రాజెక్టు చివరి దశ.. అన్నీ పూర్తి చేసినట్లు సంకేతం అన్నారు. ఈ ప్రాజెక్టుతో వివిధ జిల్లాల ప్రజలు అనుసంధానం అవుతున్నారని చెప్పారు. ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులు మొదలు పెట్టడమే కానీ పూర్తవుతాయో తెలియని పరిస్థితి అన్నారు. విమర్శలకు సమాధానంగా అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం అన్నారు. భవిష్యత్తుల్లో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయని పేర్కొన్నారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ కు కేంద్ర బడ్జెట్ లోనూ నిధులు కేటాయింపు జరుగుతోందన్నారు. మన ప్రాంత అభివృద్ధికి కేంద్ర సహకారం తీసుకుంటున్నామని రామ్మోహన్ తెలిపారు.

# సాగునీటి విషయంలో రాజీ పడేదే లేదు

- బీసీ సంక్షమ మంత్రి సవిత



**టి మీడియా, జనవరి4, అమరావతి బ్యూరో:**
తెలంగాణ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపి వేసిందన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు అని ఏపీ బీసీ సంక్షమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. చంద్రబాబును బూచీగా చూపించి తెలంగాణ రాజకీయాలు నడుపుతూ లబ్ది పొందే ప్రయత్నం అధికార, విపక్షలు చేస్తున్నాయని తెలిపింది. జగన్ హయాంలో ఎలాంటి అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు పనులు చేపట్టారు.. రాయలసీమకు రోజుకు మూడు టీఎంసీల నీరు అంటూ భారీ ప్రకటనలతో అనుమతులు లేకుండా జగన్ పనులు చేపట్టారు.. జగన్ ప్రచారంతో రాయలసీమ లిఫ్ట్ పనులపై కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కేసులు వేసింది అని మంత్రి సవిత వెల్లడించింది.అధ్యక్షుడి అరెస్ట్‌కు వెనిజులా సైన్యమే సహకరించిందా.? రష్యా ఎయిర్ డిఫెన్స్ సైలెంట్ ఎందుకు..?ఇక, కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్జీటీ సహా పలు స్థాయిలో తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసిందని ఏపీ మంత్రి సవిత తెలిపింది. తెలంగాణ సర్కార్ ఫిర్యాదులతో విచారించి అనుమతులు లేని కారణంగా పనుల నిలిపివేత.. 2020లోనే ఈ మేరకు ఆదేశాలు ఇచ్చిన ఎన్జీటీ, కేంద్ర ప్రభుత్వం.. ఇది ముమ్మాటికీ జగన్ చేసిన తప్పిదమేనని విమర్శలు గుప్పించింది. 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాక ముందే ప్రాజెక్టు పనులు కేంద్రం నిలిపింది అని సవిత చెప్పుకొచ్చింది.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**టీ మీడియా,జనవరి 04, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లి మండలం చీమ్నతండాలో ఇటివల మృతి చెందిన గుగులోత్ లాలు కుటుంబానికి పాతకమలాపురం సర్పంచ్ తేజావత్ బాబురావు, రైతు బంధు మండల కన్వీనర్ గుగులోతు శ్రీను లు 100కేజీల బియ్యం వితరణ చేశారు. బాధిత కుటుంబానికి అదే గ్రామానికి చెందిన భూక్యా రవి రూ. వేయి, యూత్ ఫోర్స్ సైన్యం రూ.3వేలు నగదును సర్పంచ్ తేజావత్ బాబురావు చేతుల మీదుగా అందించారు. గ్రామంలో అపదలో ఉన్న వారిని ఆదుకోవటానికి ముందుకు వచ్చిన యువతను సర్పంచ్, రైతు బంధు మాజీ కన్వీనర్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫోర్స్ సైన్యం సభ్యులు బానోత్ శ్రావణ్, పొదిల నరేష్, భూక్య నందు, బాదావత్ లక్ష్మణ్, తేజావత్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు గుగులోతు రాజేష్, గుగులోతు కోటేష్, గుగులోతు బాలు, గుగులోతు మంగ్య, గుగులోతు పద్మ తదితరులు పాల్గొన్నారు.





# సంఘం బలోపేతానికి కృషి

**టీ మీడియా,జనవరి4, ఎండపల్లి:**
మండలంలోని చర్లపల్లి గ్రామంలో మాదిగ కుల సంక్షమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది.ఈ ఎన్నికల్లో గ్రామ పెద్దలు,సంఘం సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గసభ్యులు:అధ్యక్షులు రామగిరి ఆది మల్లయ్య,ఉపాధ్యక్షులు: చుంచు అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి: ఉప్పులేటి నాగేష్,కార్యదర్శి: రామగరిస్వామి,కోశాధికారితడగొండకార్తిక్,సంయుక్త కార్యదర్శి రామగిరి లచ్చయ్య,ప్రచార కార్యదర్శి ఉప్పులేటి లక్ష్మణ్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు గ్రామస్తులు, సంఘం సభ్యులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రామగిరి ఆది మల్లయ్య మాట్లాడుతూ,సంఘం బలోపేతానికి,సభ్యుల సంక్షమంకోసంఅంకితభావంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తమపై నమ్మకంతోఈబాధ్యతలను అప్పగించిన గ్రామస్తులు,సంఘం సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్ పార్కింగ్‌లో భారీ అగ్నిప్రమాదం

- 600కుపైగా బైక్‌లు దగ్ధం



**టి మీడియా, జనవరి4,త్రిసూర్ :**
కేరళలోని త్రిసూర్ రైల్వేస్టేషన్ పార్కింగ్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో వందలాది బైకులు దగ్ధమయ్యాయి. ఓ విద్యుత్ తీగ తెగిపడి నిప్పురవ్వలు రావడంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో 600లకు పైగా ద్విచక్ర వాహనాలు పార్కింగ్‌లో ఉన్నాయని వాటిలో చాలావరకు కాలిపోయాయని అధికారులు వెల్లడించారు.ఈ ఘటన ఆదివారం ఉదయం 6:30 గంటల ప్రాంతంలో జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్? సమీపంలోని రెండో గేటు సమీపంలోని పెయిడ్-పార్కింగ్ షెడ్‌లో మంటలు చెలరేగాయి. అయితే ఓ విద్యుత్తు తీగ బైక్‌లపై తెగిపడడంతో నిప్పు రవ్వలు వచ్చినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద సమయంలో 600 వరకు ద్విచక్ర వాహనాలు అక్కడ ఉన్నాయి. వాటిలో చాలావరకు కాలిపోయాయని తెలిపారు. వాహనాలతో పాటు టిన్ షీట్‌ల షెడ్ మంటల్లో దెబ్బతిన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే రెండో గేటు వద్ద ఉన్న టికెట్? కౌంటర్? కూడా మంటల్లో దగ్ధమైనట్లుగా తెలుస్తోంది. అయితే ఆదివారం కావడం వల్ల సాధారణం కంటే తక్కువ బైక్?లు ఉన్నాయి. అయితే అగ్నిప్రమాదం జరిగిన సమయంలో రైళ్లు ఏం లేకపోవడం వల్లే పెద్ద ప్రమాదం తప్పింది.వాహనాల్లో ఇంధనం వల్ల మంటలు త్వరగా వ్యాపించాయని అధికారులు భావిస్తున్నారు. మొదఅబశ్రీశ్రీట ఒక బైక్?కు నిప్పు అంటుకుని అది పేలఅబశ్రీశ్రీడంతో మంటఅబశ్రీశ్రీలు వేగంగా వ్యాపించాయఅబశ్రీశ్రీని చెబుతున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకున్నారు. మూడు అగ్నిమాపక శకటాల సాయంతో మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదానికి గల కారణాన్ని కనుగొనడానికి దర్యాప్తు ప్రారంభించామని మంత్రి కె. రాజన్ తెలిపారు. అంతేకాకుండా ఘటనాస్థలాన్ని పరిశీలించడానికి ఫోరెన్సిక్ బృందాన్ని తీసుకువస్తామని పేర్కొన్నారు. ఆదివారం కావడం, సిబ్బంది త్వరగా స్పందించి మంటలను ఆర్పడం వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు.

**కేంద్ర మంత్రి ఆరా**
ఈ ఘటనపై కేంద్రమంత్రి సురేష్ గోపీ ఆరా తీశారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించాలని రైల్వే అధికారులను ఆదేశించారు. డీఆర్?ఎం స్థాయిలో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంపై పోలీసులు, రైల్వే అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే అగ్నిప్రమాదం జరిగిన సమయంలో రైళ్లు ఏం లేకపోవడం వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు అంటున్నారు.

**దిల్లీ-ఆగ్రా హైవేపై 7 బస్సులు, 3 కార్లు ఢీ- 13మంది మృతి**
ఇటీవల ఉత్తర్?ప్రదేశ్?లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. డిసెంబర్ 16న తెల్లవారుజామున మధురలోని దిల్లీ- ఆగ్రా ఎక్స్‌ప్రెస్ రహదారిపై ఏడు బస్సులు, మూడు కార్లు ఢీకొన్నాయి. భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది మరణించారు. మరో 35 మంది గాయపడ్డారు. మధురలో బల్దేవ్ పోలీస్ స్టేషన్? ప్రాంతంలో మైలురాయి నంబర్ 127 సమీపంలో జరిగింది. డిసెంబర్ 17 తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు పొగమంచు కారణంగా ఏడు బస్సులు, మూడు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి కార్లు, బస్సులు దగ్ధమయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 11యంత్రాలతో మంటలను అదుపు చేశాయి. ఈ ప్రమాదంతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితి నెలకొంది. దట్టమైన పొగమంచు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని మధుర ఎస్?పీ శ్లోక్ కుమార్ తెలిపారు. అయోధ్య నుంచి దిల్లీ వెళ్తున్న బస్సులు ఢీకొన్నాయని ఆ తర్వాతే మంటలు చెలరేగాయని తెలిపారు.




# సమన్వయంతో అద్భుత ఫలితాలు

- కలెక్టర్ జితేష్ వి పటేల్

**టీ మీడియా,జనవరి 4,పాల్వంచ :**
ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టీఎన్జీవో, టీజీవో, ట్రస్మా ఆధ్వర్యంలో పాల్వంచ లోని ఓ గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన ఃప్రగతి టుగెదర్ః కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సాధించిన ప్రగతికి సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. జిల్లా అభివృద్ధికి కావలసిన వనరులు పుష్కలంగా ఉన్నాయని.. వాటిని ఉపయోగించుకోవడంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మునగ, అజోల్ల, సమీకృత వ్యవసాయం, కొర్రమీను, కంజు పిట్టల పెంపకం, బయోచార్, ఇటుకల తయారీ వంటి వాటిల్లో మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. వీటిపై మరింత దృష్టి సారిస్తే జిల్లా రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ. .. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికే గిరిజన విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేందుకు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగిస్తున్నామన్నారు. గిరిజన మ్యూజియాన్ని ఆధునికరించి సందర్శకుల సంఖ్యను పెంచినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డిఓ మధు, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మ వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నాకు నాలుగు భాషల్లో తిట్లువచ్చు..

## సీఎం రేవంత్‌కి కేటీఆర్

**టి మీడియా, జనవరి4, హైదరాబాద్ బ్యూరో:**
కేసీఆర్, హరీష్‌రావులను ఉరి తీయాలంటూ సీఎం మాట్లాడిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కేటీఆర్, అలా అయితే కాంగ్రెస్‌ను ఎన్ని సార్లు ఉరి తీయాలంటూ ప్రశ్నించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ ఈ సందర్భంగా ప్రసంగించారుఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిన ఘటనను ప్రస్తావించిన కేటీఆర్, అక్కడ శవాలను కూడా బయటకు తీయలేని స్థితిలో సీఎం ఉన్నారని విమర్శించారు. పేల్చేయడం, కూల్చేయడం, ఎగవేయడం తప్ప ఈ ప్రభుత్వానికి మరో పని లేదన్నారు. సీఎం స్థాయి మరిచి భడివే అని తిట్టే స్థాయికి దిగజారారని మండిపడ్డారు. తమకూ తిట్లు వస్తాయని, అయితే తాము తిట్టడం మొదలు పెడితే రేవంత్‌రెడ్డి తట్టుకోలేదని కేటీఆర్ హెచ్చరించారు.

# అందుబాటులోకి ఖమ్మం-దేవరపల్లి హైవే

- తగ్గనున్న హైదరాబాద్-విశాఖపట్నం మధ్య దూరం



**టి మీడియా, జనవరి4, దేవరపల్లి :**

హైదరాబాద్-విశాఖపట్నం మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్న ఖమ్మం-దేవరపల్లి యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే వచ్చే నెల పాక్షకంగా తెరుచుకోనుంది. ఇందులో అటు ఖమ్మం వైపు, ఇటు దేవరపల్లి వైపు ప్యాకేజీల్లో పనులు సాగుతున్నాయి. మధ్యలో నిర్మాణం పూర్తయినందున వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు వాహనాలను అనుమతించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**120 కి.మీ. మేర హైవే పూర్తి**

నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేలో ఖమ్మం జిల్లా పరిధిలో 105.22 కి.మీ., ఏపీలోని ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల పరిధిలో 56.88 కి.మీ. కలిపి 162.10 కి.మీ. ఉంది.ఖమ్మం వద్ద మున్నేరు వాగుపై వంతెన, దానికి సమీపంలోని రైల్వే లైన్‌పై వంతెన పూర్తికావాలి. ఇందుకు 3 నెలలు పడుతుంది.దేవరపల్లి వైపు కొయ్యలగూడెం మండలంలోని ఎర్రంపేట, కన్నాయిగూడేల వద్ద భూసేకరణ విషయమై కోర్టు కేసు కారణంగా 2 కి.మీ. నిర్మాణం ఆగిపోయింది. కొంతకాలం కిందట పరిష్కారమైంది. ఇటీవల పనులు మొదలయ్యాయి. పూర్తయ్యేందుకు 3 నెలలు పడుతుందని భావిస్తున్నారు.మధ్యలో దాదాపు 120 కి.మీ. మేర హైవే పూర్తయ్యింది.ఖమ్మం దాటాక వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవేపై వాహనాల రాకపోకలకు అనుమతించాలని భావిస్తున్నారు.ప్రస్తుతమున్న హైవేలో వైరా వద్ద నుంచి కిలోమీటరున్నర దూరం వెళ్లి గ్రీన్‌ఫీల్డ్ హైవేలోకి చేరుకోవచ్చు. జంగారెడ్డిగూడెం సమీపంలో ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే నుంచి బయటకు వచ్చి పాత హైవేపైకి చేరుకుని ప్రయాణించొచ్చు.

**టోల్ ఏజెన్సీ ఎంపిక కాగానే:**

ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేలో 12 టోల్‌ప్లాజాలు ఉన్నాయి. ఓ టోల్ గేట్ నుంచి వాహనం హైవేలోకి ప్రవేశించాక ఎంత దూరం ప్రయాణిస్తుందో, అంత మేరకే టోల్ వసూలు చేస్తారు. వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు 8 టోల్‌ప్లాజాలు ఉన్నాయి.హైవేపై టోల్ వసూలు ఏజెన్సీని ఎంపిక చేసేందుకు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు టెండర్ల ప్రక్రియను నిర్వహిస్తున్నారు. కాంట్రాక్టర్ ఎంపికై, ఎన్‌హెచ్‌ఏఐతో ఒప్పందం చేసుకున్నాక వాహనాల రాకపోకలను అనుమతిస్తారు.

**అనుమతించాలా? వద్దా?**

సంక్రాంతి నేపథ్యంలో హైదరాబాద్ వైపు నుంచి ఏపీకి పెద్దఎత్తున వాహనాలు వస్తాయి. వీటిని గ్రీన్‌ఫీల్డ్ హైవేలో వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు అనుమతించాలా? వద్దా? అని అధికారులు పరిశీలిస్తున్నారు. సంక్రాంతి సమయంలో టోల్ వసూలు చేయకుండానే వాహనాలను అనుమతిస్తే ఎలా ఉంటుందా అని ఆలోచిస్తున్నారు. ఖమ్మం, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల అధికారులు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు చర్చించి రెండు, మూడు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నారు.మరోవైపు ఖమ్మం - దేవరపల్లి 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇది పూర్తి అయితే హైదరాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య సుమారు 125 కి.మీ దూరం తగ్గనుంది. గతేడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని ఎన్?హెచ్ఏ?ఐ లక్ష్యంగా పెట్టుకుంది. మొదట్లో ఆగస్టు నాటికి పూర్తి చేయాలని అనుకున్న ఏలూరు - తూర్పు గోదావరి జిల్లా మధ్య కొంత భూమికి సంబంధించి వివాదం న్యాయం స్థానం పరిధిలో ఉండడంతో పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం వివాదం పరిష్కారం కావడంతో పనులు చురుగ్గా సాగుతున్నాయి.

**గ్రీన్‌ఫీల్డ్ హైవే పైకి ప్రయాణికులు**

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం 5 ప్యాకేజీలుగా విభజించి చేపట్టారు. నేషనల్ హైవే 365 బీజీ కింద నిర్మితమవుతున్న ఈ రహదారి ఖమ్మంలో మొదలై జిల్లాలోని దేవరపల్లిలో ముగుస్తుంది. వీటి మధ్య 162 కి.మీ మేర రహదారి నిర్మిస్తున్నారు. దేవరపల్లి మధ్య 8 టోల్ ప్లాజాలు, 9 పెద్ద, 51 చిన్న వంతెనలు నిర్మించారు. ఏలూరు జిల్లాలో చింతలపూడి మండలం రేచర్ల, జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం, తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో గ్రీన్‌ఫీల్డ్ హైవే పైకి మాత్రమే ప్రయాణికులు చేరుకునే అవకాశం ఉంది.

**125 కి.మీ. దూరం తగ్గినట్టే**

సుమారు రూ.4,609 కోట్లతో 4 వరుసల రహదారి నిర్మిస్తున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలి అంటే విజయవాడ మీదుగా 676 కి.మీ మేర 12 గంటలు ప్రయాణించాలి. ఈ రోడ్డు పూర్తి అయితే సుమారు 125 కి.మీ.దూరం తగ్గుతుంది.



## బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

- గులాబీ గూటికి ఎన్ఆర్ఐ సింగం ప్రసాద్

**టి మీడియా, జనవరి4,కోనరావుపేట:**

కోనరావుపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. తాజాగా నిజామాబాద్ గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ సింగం ప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మల్కపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మనరసింహారావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మనరసింహారావు మాట్లాడుతూ క్షత్రస్థాయిలో పార్టీకి కార్యకర్తలే బలమని, సింగం ప్రసాద్ వంటి సేవా దృక్పథం ఉన్న వ్యక్తులు పార్టీలోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎన్ఆర్ఐ సింగం ప్రసాద్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.తనతో పాటు వంద మంది అనుచరులు పార్టీ సైనికులుగా పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్రాంతి బంఫర్ ఆఫర్

**(మొదటిపేజీ తరువాయి..)**

ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన టోకెన్లు జనవరి 8వ తేదీ నుంచి అందించనున్నట్లు సమాచారం. అయితే ఈ పథకం కోసం తమిళనాడు ప్రభుత్వం రూ.6936కోట్ల నిధులను కేటాయించింది. ?

**ప్రజలకు ఈ కానుకలు సరిపోవు!**

మరోవైపు తమిళనాడు ప్రభుత్వం సంక్రాంతి కానుకను ప్రకటించడంపై బీజేపీ నాయకురాలు తమిళిసై సౌందర?రాజన్ స్పందించారు. ఃడీఎంకే రూ.3000 ప్రకటించింది. త్వరలో ఎన్నికలు జరగనుండగా ఇంకా ఎక్కువ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. అయితే ? ప్రజల చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారి ఇవి సరిపోవుః అని పేర్కొన్నారు.



## లింగమంతుల స్వామిని దర్శించుకున్న వట్టె జానయ్య యాదవ్

**టీ మీడియా,జనవరి 4,చివ్వెంల:**

సూర్యాపేట జిల్లా, చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ లింగమంతుల స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పోలె బోయిన నర్సయ్య యాదవ్ దేవాలయ నిర్మాణాలు, అభివృద్ధి పనుల వివరాలను వట్టె జానయ్య యాదవ్‌కు వివరించారు. స్వామివారి దర్శనం పూర్తయ్యే వరకు ఆయన పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి ఆలయ ప్రాంగణంలోనే ఉన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, సూర్యాపేట టౌన్ అధ్యక్షుడు కుంభం నాగరాజు, పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య, ఆత్మకూరు (ఎస్) మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, చింతకాయల ప్రణయ్, ఆరాల రమేష్, వల్లాల బుచ్చయ్య, వట్టె లింగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



## సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా ,డిసెంబర్ 4, దేవరకద్ర:**

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండలం లోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి నేడు ఆయకట్టుకు యాసంగి పంటకు కుడి, ఎడమ కాలువల ద్వారా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు ఈ యాసంగిలో 5 విడతలుగా సాగునీటిని విడుదల చేస్తున్నామని, అందులో భాగంగా నేడు తొలివిడత గా నీటిని విడుదల చేశామని పేర్కొన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు, 2013లో జూరాల సోర్స్ గా పాలమూరు ప్రాజెక్టు కట్టాలని ఉమ్మడి రాష్ట్రంలోనే నిర్ణయం తీసుకున్నారని, సోర్స్ జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టిఎంసిలు తరలించే అవకాశం ఉండేదని, జూరాల నుంచి అయితే 60 రోజుల్లో 121 టిఎంసిలు తీసుకునే వాళ్లమని, సోర్స్ ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చటం వల్ల 68 టిఎంసిల స్థాయికి పడిపోయిందని, కమీషన్ల కోసం ప్లేస్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీశైలంకు మార్చారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెనెజువెలాలో పరిస్థితులు ఆందోళనకరం

**(మొదటిపేజీ తరువాయి..)**

చేయాలని అమెరికాను చైనా కోరింది. వెనెజువెలా ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రక్రియను ఆపాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని అమెరికాకు బీజింగ్ సూచించింది. అమెరికా చర్య అంతర్జాతీయ చట్టాలు, ప్రాథమిక నిబంధనలను, ఐరాస చార్టర్ సూత్రాల్ని స్పష్టంగా ఉల్లంఘించడమేనని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. లాటిన్ అమెరికా, కరేబియన్ లలో శాంతి, భద్రతలకు ముప్పు కలిగించే అమెరికా ఆధిపత్య ప్రవర్తనను చైనా గట్టిగా వ్యతిరేకిస్తుందని పేర్కొంది. అమెరికా నిర్ణయాన్ని ప్రమాదకర ఉదాహరణగా అభివర్ణించిన ఐరాస సోమవారం భద్రతా మండలి సమావేశం కావాలని కోరింది.మదురోను బంధించిన అమెరికా ఇప్పటికే ఆయనను న్యూయార్క్?ను తరలించింది. న్యూయార్క్ నగరంలోని డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేంద్రానికి (డీఈఏ) మదురోను తరలించారు. మదురో చేతులకు సంకెళ్లతో ఉన్న దృశ్యాలను అమెరికా విడుదల చేసింది. అందులో మదురోను ఇద్దరు అదికారులు డీఈఏ తరలిస్తున్నట్లుగా ఉంది. తర్వాత మదురోను న్యూయార్క్?లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్ (ఎండీసీ)కు తరలించనున్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్‌ను నియమిస్తున్నట్లు ఆ దేశ సుప్రీం కోర్టు ప్రకటించింది. ప్రభుత్వ పరిపాలనా కొనసాగింపు, దేశ రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. లిగా సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు, వామపక్ష గెరిల్లా నాయకుడు జార్జ్ ఆంటోనియో కుమార్తె అయిన డెల్సీ రోడ్రిగ్స్. ఆమె 1969లో వెనెజువెలా రాజధాని కారకాస్‌లో జన్మించారు. మదురో ప్రభుత్వంలో ఆమె కమ్యూనికేషన్, విదేశాంగ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2018లో ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షురాలి స్థానంతో పాటు ఆర్థిక, చమురు మంత్రిత్వ శాఖల మంత్రిగా కొనసాగారు. వెనెజువెలాలోని చమురు కోసం ట్రంప్ సుంకాల విధించిన వేళ దేశాన్ని ద్రవ్యోల్బణం నుంచి బయటపడేయడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. మదురోకు విశ్వసనీయురాలిగా పేరు తెచ్చుకున్నారు.

# హైదరాబాద్‌లో గాలి పీల్చితే ప్రమాదమే

## దారుణంగా పడిపోతున్న వాయు నాణ్యత

**టి మీడియా, జనవరి4, హైదరాబాద్ బ్యూరో:**

గాలిలో నాణ్యత పడిపోవడంలో హైదరాబాద్ నగరం దేశ రాజధాని దిల్లీతో పోటీ పడుతోంది. కొత్త ఏడాది తొలి రోజున పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 వరకు చేరుకుంది. ఇది థర్డ్ పార్టీ, గూగుల్ యాప్‌లు, పరికరాల ద్వారా నమోదవుతున్న సూచీల ప్రకారం లెక్క. కానీ సీపీసీబీ ఏర్పాటు చేసిన సూచీలలో మాత్రం కొత్త ఏడాది గరిష్ఠంగా 170 వరకే నమోదు కావడం గమనార్హం. సీపీసీబీ సూచించే కొలతల్లో కచ్చితత్వం లేదని కొందరు విశ్రాంత ప్రొఫెసర్లు చెబుతున్నారు. హైదరాబాద్? నగరంలోని 14 ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణ మండలి ఏక్యూఐ పరికరాలను ఏర్పాటు చేసింది.వీటి ద్వారా పీసీబీ గరిష్ఠ, కనిష్ఠ సూచీలను వెల్లడిస్తోంది. ఏక్యూఐ 100 దాటితే ముప్పు పొంచి ఉన్నట్లే అని చెబుతోంది. డిసెంబరులో హైదరాబాద్‌లో గరిష్ఠంగా పీసీబీ లెక్కల ప్రకారం ఏక్యూఐ 132 మాత్రమే ఉంది. థర్డ్ పార్టీ యాప్‌లలో నమోదైన ఏక్యూఐ 270 వరకు ఉండటం గమనార్హం. ఇంత వ్యత్యాసం ఉండకూడదని ఒక పక్క శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గాలి నాణ్యతను యురోపియన్ ప్రమాణాల మేరకు కొలిచే మెషిన్ల ధర ఒక్కొక్కటి దాదాపు రూ.30 లక్షల వరకు ఉంటుంది. పీసీబీ వాడుతున్న పరికరాలు ఆ స్థాయిలో పని చేయలేవని పరిశోధకులు చెబుతున్నారు.

**మూడు రకాల గాలి కాలుష్యం**



గాలిలో కాలుష్యాన్ని బయో, ఫిజికల్, కెమికల్ రియాక్టివ్‌లని మూడు రకాలుగా పరిగణనలోకి తీసుకుని నాణ్యతను కొలుస్తారు. గాలిలో తేమ, బ్యాక్టీరియా, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి వ్యర్థాల వాసనలన్నీ మొదటి రకంలోకే వస్తాయి. సూక్ష్మ ధూళి కణాలను రెండో రకంలోకి తీసుకుంటారు. రసాయన ప్రభావం కల్గించే కార్బన్ డయాక్సైడ్, సల్ఫర్, మిథనాల్, నైట్రోజన్ ఆక్సైడ్, బెంజిన్ తదితరాలను కెమికల్ రియాక్టివ్‌లో తీసుకుంటారు. ఇవన్నీ ప్రమాణాలను దాటితే ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటివి సోకే ప్రమాదం ఉంటుంది.

**నిత్యం రోడ్డెక్కుతున్న 50 లక్షల వాహనాలు**

దాదాపు 80 లక్షల వాహనాలుంటే రోజూ సగటున 50 లక్షల వరకు రోడ్డు మీదకు వస్తున్నాయి. వీటి నుంచి వెలువడే పొగ గాలి నాణ్యతను తీవ్ర ప్రభావితం చేస్తోంది. వీటితో పాటు భవన నిర్మాణాలు, చెత్తాచెదారం, మురుగు, పరిశ్రమల నుంచి వెలువడే ఘాటు వాసనలు వాయు నాణ్యతను మరింత క్షణింపచేస్తున్నాయి.

**కేపీహెచ్‌బీలో ఏక్యూఐ 302**

శనివారం ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ కూకట్?పల్లి హౌజింగ్ బోర్డు కాలనీలోని గాలిలో వాయు నాణ్యత సూచీ 302 సూచించింది. ఇది దిల్లీలో ఏక్యూఐ(ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్)తో సమానంగా ఉంది. కానీ, ఈ ప్రాంతంలో సీపీసీబీ (సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు)కు సంబంధించిన వాయు నాణ్యతను లెక్కించే సూచీలే లేవు. శనివారం సీపీసీబీ లెక్కల ప్రకారం హైదరాబాద్‌లోని బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో ఏక్యూఐ గరిష్ఠంగా 142, రామచంద్రాపురంలో కనిష్ఠంగా 73 నమోదవడం గమనార్హం.

**అమ్మో 35 సిగరెట్లు తాగినట్లే!**

గాలి నాణ్యత 100 దాటితేనే చాలా ప్రమాదకరం. ఒకవేళ 300లకు చేరితే ఆ గాలి పీల్చిన వారికి పలు రకాల వ్యాధులు వచ్చే అవకాశముంది. దాన్ని పీలిస్తే రోజుకు 30 నుంచి 35 సిగరెట్లు కాల్చిన దానితో సమానమని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. గాలి నాణ్యతను సీపీసీబీ నమోదు చేస్తున్నా, ఎక్కడా కచ్చితమైన లెక్కలు రావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. థర్డ్ పార్టీ, గూగుల్ యాప్, సీపీసీబీ ప్రకటిస్తున్న సూచీలకు చాలా వ్యత్యాసం ఉండటమే ఇందుకు ప్రధాన కారణం.

# ప్రైవేటు బస్సులకు పండగే

## సంక్రాంతికి ప్రయాణికుల జేబుకు చిల్లు

**టి మీడియా, జనవరి4, హైదరాబాద్ బ్యూరో :**

ప్రైవేటు బస్సుల్లో అప్పుడే సంక్రాంతి పండగ దందా మొదలయ్యింది. అడ్డగోలుగా ఎలా పడితే అలా ఛార్జీలు పెంచేస్తున్నాయి. రవాణా శాఖ అధికారుల భయం కూడా లేదు. ప్రయాణికులను అసలు కనికరించడం లేదు. మరో పది రోజుల్లో సంక్రాంతి పండగకు హైదరాబాద్?లోని ఆంధ్ర ప్రాంతవాసులు వేలల్లో వెళ్తారు. ముందస్తుగా రిజర్వేషన్ చేసుకుందామని ఆన్?లైన్?లో చూస్తే ధరలు చుక్కలను తాకుతున్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడకు సాధారణ రోజుల్లో రూ.700 టికెట్? ధర ఉంటుంది. సంక్రాంతికి ఏకంగా రూ.2,700 నుంచి రూ.4,000 వరకు ధరలు పెంచేశారు.

**సీటుకు ఒక్కో ధర**

ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలు సీటు ఆధారంగా టికెట్? ధరలను నిర్ణయిస్తున్నాయి. ముందు సీట్లకు ఓ ఛార్జీ, వెనక సీట్లకు, మధ్య సీట్లకు వేర్వేరుగా రేట్లు ఉన్నాయి. రైళ్లలో వెళ్దామంటే అసలు రిజర్వేషన్? దొరకడం లేదు. సాధారణ ప్రయాణం గగనమే అవుతుంది.తనిఖీలు చేయకుంటే చిక్కులే? : ఇటీవల పలు ప్రైవేటు ట్రావెల్? బస్సులు ప్రమాదాల బారిన పడుతున్నాయి. ప్రయాణికుల డిమాండ్ ఎక్కువగా ఉంటుందని బస్సులను ఇష్టారీతిన రోడ్లపైకి తీసుకొస్తున్నాయి. అన్ని రకాల నిబంధనలు పాటిస్తున్నారా? అనుభవం ఉన్న డ్రైవర్లు ఉన్నారో లేదో తప్పనిసరిగా తనిఖీ చేయాలి. లేకుంటే ఇబ్బందికర పరిస్థితులు వచ్చాక చర్యలు తీసుకోవడంతో ఏ మాత్రం ప్రయోజనం



ఉండదు.హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం వంటి పెద్ద పెద్ద నగరాలకు వెళ్లే రైళ్లలో, ఆంధ్రప్రదేశ్? ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు అయిపోయాయి. ప్రత్యేక రైళ్లను, ప్రత్యేక బస్సులను ప్రకటించడంలో రైల్వే శాఖ, రోడ్డు, రవాణా సంస్థలు ఎక్కువ జాప్యం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్ని ప్రైవేటు ఆపరేటర్లు తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు.

**9, 10న భారీ డిమాండ్**

సంక్రాంతి పండక్కి ముందు వస్తున్న వారాంతం కావడంతో జనవరి 9, 10 తేదీల్లో భారీ డిమాండ్ ఏర్పడింది. ఆ తర్వాత రోజుల్లోనూ రద్దీ ఉన్నా, ఈ రెండు రోజుల్లో ఎక్కువ మంది ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. దీంతో ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు అమాంతం ఛార్జీలను పెంచేస్తున్నారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లోనూ అదనపు ఛార్జీలు ఉంటున్నా, గరిష్ఠంగా 50 శాతానికి మించవు. ప్రైవేటు బస్సుల యజమానులు మాత్రం రెండు, మూడు రెట్లు అధికంగా వసూలు చేస్తుండటంపై రవాణా శాఖ తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది.

**పట్టించుకోని రవాణా శాఖ**

ప్రైవేటు బస్సుల్లో ఛార్జీల్ని ఇష్టారాజ్యంగా పెంచుతున్నా, రవాణా శాఖ ఆ విషయాన్ని అసలు పట్టించుకోవడం లేదు. హైదరాబాద్-బెంగళూరు బస్సు కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదానికి గురైన తర్వాత బస్సుల ఫిట్‌నెస్, ఇతర భద్రతా పరమైన అంశాలను కొద్ది రోజులు మాత్రమే తనిఖీలు చేసి అధికారులు కేసులు పెట్టారు. ఏటా పండగ సమయంలో భారీగా ఛార్జీలు పెంచుతున్నా, కేవలం హెచ్చరికలకు పరిమితం కావడం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడమే అవుతుంది.

**హైదరాబాద్-విజయవాడ**

ఆర్టీసీలో సీటర్ టికెట్ రూ.440 ఉంటే ప్రైవేటులో రూ.2,700 నుంచి రూ.4,000. అదే స్లీపర్‌లో బెర్తు కావాలంటే సౌకర్యాన్ని బట్టి రూ.3,500-5,999గా ధర నిర్ణయించారు.

హైదరాబాద్-విశాఖపట్నం : ఆర్టీసీలో బస్సు ఛార్జీ రూ.1,889. ప్రైవేటులో రూ.5 వేల నుంచి రూ.5,999. అదే ప్రైవేటు స్లీపర్ బస్సుల్లో టికెట్ ధర రూ.6,999. జనవరి 9న హైదరాబాద్-విశాఖపట్నం విమాన టికెట్ ధర రూ.6,157గా ఉండటం గమనార్హం.

**హైదరాబాద్-రాజమహేంద్రవరం**

ఆర్టీసీ సూపర్ లగ్జరీలో రూ.1,032గా ఉంది. స్లీపర్‌లో రూ.2,338 ఛార్జీ ఉంటే ప్రైవేటు సీటర్‌లో రూ.2,599 నుంచి రూ.4,999 వసూలు చేస్తున్నారు. స్లీపర్‌లో ధర రూ.5,999.

**హైదరాబాద్-బెంగళూరు**

ఆర్టీసీ స్లీపర్ బస్సు టికెట్ ధర రూ.1,203. అదే ప్రైవేటు ట్రావెల్స్?లో అయితే ఒక్కో బెర్తుకు ఆపరేటర్‌ను బట్టి రూ.2,799-6,899 వరకు వసూలు చేస్తున్నారు. జనవరి 9న విమాన టికెట్ ధర రూ.3,956గా అందుబాటులో ఉంది.

# పేదోడికి గూడు ఇవ్వని దౌర్భాగ్య ప్రభుత్వం


- బొమ్మలు చూపి మోసం
- పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

**టీ మీడియా,జనవరి 4, ఖమ్మం రూరల్ :**

గడిచిన పదేళ్లలో పేదవాడికి ఒక ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం గత ప్రభుత్వానికి లేదు. ఆత్మగౌరవంతో పేదవాడు తలదాచుకునే నీడ ఇవ్వకుండా పదేళ్లు బొమ్మలు చూపి కాలక్షపం చేశారు. కానీ మన ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే రూ. 22,500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించి సుమారు రూ. 1.07 కోట్ల వ్యయంతో పలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు చేశారు.

**మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదు**

గత ప్రభుత్వంలాగా అబద్ధపు హామీలతో ప్రజలను వంచించే రకం ఈ ప్రజా ప్రభుత్వనిది కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 560 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. ఏప్రిల్‌లో రెండో విడత ఇస్తాం. మొత్తం ఇంకా



మూడు విడతలుగా అర్హులైన ప్రతి పేదవాడికీ పక్కా ఇల్లు కట్టించి తీరుతాం. ఇది మీ శీనన్న మాట అని భరోసా ఇచ్చారు. ఏదులాపురం అభివృద్ధికి గడిచిన రెండేళ్లలోనే సుమారు రూ. 70 కోట్లు ఖర్చు చేశామని మిగిలిన సమస్యలను కూడా మీ ఇంటి పెద్ద కొడుకుగా నేనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**సంక్షమంలో సరికొత్త అధ్యాయం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షమాన్ని రెండు కళ్లలా చూస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని బువ్వ పెట్టి ఇబ్బంది పెడితే, మన ప్రభుత్వం మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, పాత కార్డుల్లో కొత్త పేర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేశామని వివరించారు.

**అభివృద్ధికి చిరునామా ఏదులాపురం**

టెంపుల్ సిటీలో రూ. 35 లక్షలు, చిన్నతండాలో రూ. 22 లక్షలు, సూర్యనగర్‌లో రూ. 25 లక్షలు, 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో రూ. 25 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీల్లో పర్యటిస్తున్న సమయంలో మహిళలు తనను ఆపి సమస్యలు వివరించారని వారి కోరిక మేరకు మిగిలిపోయిన ప్రతి రోడ్డును, డ్రైన్‌ను పూర్తి చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. హైటెన్షన్ లైన్ల తొలగింపు వంటి సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

**ప్రజల దీవెనలే మా బలం**

ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉండాలని మంత్రి కోరారు. రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం అభ్యర్థుల పట్ల ఇదే ప్రేమ, అభిమానాలు చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, హరినాథ్ బాబు, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం

**టీ మీడియా ,డిసెంబర్ 4 ,ఆత్మకూరు:**
భారతీయ జనతా పార్టీ అమరచింత పట్టణమున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహ సమావేశం నిర్వహించారు. సభాధ్యక్షురాలుగా పట్టణ అధ్యక్షులు మంగా లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సభా వేదికగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మేరువ రాజు పట్టణ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,ఉపాధ్యక్షులు ఒగ్గు వెంకటేష్, భీమ్సేన్, కోశాధికారి సంభారీ సత్యనారాయణ, సీనియర్ నాయకులు నరాల నారాయణ,మరాఠీ అశోక్ సన్నాహక సమావేశంలో పార్టీ కార్యకర్తలకు ఎన్నికల దిశా నిర్దేశం చేశారు .ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని , మున్సిపాలిటీ లో విజయడంఖ మోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ పట్టణ పూర్వ అధ్యక్షులు క్యామ భాస్కర్ ముష్టి విజయ్ సీనియర్ నాయకులు యమ్ జగన్నాథం, నరసింహులు గౌడ్, పారుపల్లి సురేష్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి , ఒగ్గు పాండు, రామక్రిష్ణ రెడ్డి,వీరన్న గౌడ్, రామ్ మూర్తి , అజంత తిరుమలేశ్ , వెంకటేష్ ,రామకృష్ణా రెడ్డి, భూత్ అధ్యక్షులు క్యామ భరత్, స్వాగత్ నరసింహ, గొల్ల శ్రీను, వేద విష్ణు,కుమ్మరి శ్రీను,అర్జున్, తోకలి వెంకటేష్, నామాల నరేష్,తిరుమల సత్యనారాయణ,అరెంధర్ రెడ్డి ,తిరుమల నరసింహ, తోకలి గణేష్, మేర్వ శ్రీధర్, పారుపల్లి ఊశన్న,గోవర్ధన్ , అడవన్న ,హరికృష్ణ ,సందీప్, భాగ్య రాజ్ ,ఉదయ్ గౌడ్, శ్రీ రామ్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఫిట్‌నెస్ ట్రైనర్ మృతి

**టీ మీడియా ,డిసెంబర్ 4, హైదరాబాద్:**
సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలోని బీహెచ్ఈఎల్ బస్ డిపోసమీపంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు ఒక యువతి నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఒక యువతి మృతి చెందింది. బాధితురాలిని బీరంగుడలోని ఓ ప్రైవేట్ జిమ్‌లో జిమ్ ట్రైనర్‌గా పనిచేస్తున్న ఉమామహేశ్వరి (26)గా గుర్తించారు. ఆమెకు తలకు తీవ్ర గాయాలై, అధిక రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మరణించింది. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం పరీక్ష కోసం పటాన్‌చెరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## ఎమ్మెల్యేకు ఆహ్వానం

**టీ మీడియా ,డిసెంబర్ 4,భద్రాద్రి కొత్తగూడెం:**
గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటిధ్వర్యంలో ఈనెల 12 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని కొత్తగూడెం క్లబ్ వేదికగా నూతనంగా ఎన్నికైన గిరిజన లంబాడి సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమాన్నీ గిరిజన లంబాడి సంఘాల జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఏ మేరకు సన్మాన సభకు హాజరు కావాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సెక్రెటరి జనరల్ బానోత్ రమేష్ నాయక్, వైస్ చైర్మన్ లావుడ్య ప్రసాద్ నాయక్, టి జి టి టి ఎఫ్ బి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాళోత్ బిచ్చ నాయక్, గౌరవ అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ బాబు, గూగులోత్ కృష్ణ, రామ నాయక్ లు తదితరులు

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**టీ మీడియా,జనవరి 04,సింగరేణి (కారేపల్లి) :**
తెలంగాణ గురుకులంలలో 2026-27 విద్యాసంవత్సరానికి 5,6,7,8,9 తరగతులలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ప్రారంభ మైనాయని సింగరేణి గిరిజన సంక్షమ గురుకుల ప్రిన్సిపాల్ జీ.హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఈనెల 21వరకు ఆన్‌లైన్‌లో రూ.100 రుసుం చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థి రెండు పాస్ ఫోటోలు ,అభ్యర్థి సంతకం ,ఆధార్ కార్డు, కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రం, వికలాంగుడైతే సంబంధిత దృవీకరణ పత్రం మొబైల్ నెంబర్ ను తప్పనిసరిగా పొందుపరచాలని తెలియజేశారు. వివరాలకు సమీపంలోని గురుకులం పాఠశాలను సంప్రదించాలని కోరారు.




# విధి నిర్వహణలో మానవత్వం


- **వృద్ధుడికి ఆపద్బాంధవుడిగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్**

**టీ మీడియా,జనవరి 4,వైరా ( ఖమ్మం):**
విధి నిర్వహణలో ఉన్నా మానవత్వాన్ని మరువని వ్యక్తిగా జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. వైరా అయ్యప్ప స్వామి గుడి ప్రాంతంలో దారి తప్పి రెండు మూడు రోజులుగా తిరుగుతున్న సుమారు 75 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధుడిని గమనించి, అతడికి తక్షణ వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు.

**టీ కొట్టు మహిళ సమాచారం**
వైరా వెళ్తున్న సమయంలో అక్కడి కిరాణా షాపు నిర్వాహకులు దారి తప్పి తిరుగుతున్న వయోవృద్ధుడి పరిస్థితిని డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. సమాచారం అందగానే ఆలస్యం చేయకుండా వయోవృద్ధుడి వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.
ఆ వయోవృద్ధుడు కనీసం మాట్లాడలేని స్థితిలో, తీవ్ర నీరసంతో ఉన్నట్లు గమనించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్, పరిస్థితి విషమంగా ఉందని అర్థం చేసుకుని వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.

**108 సిబ్బంది అనూహ్య స్పందన**
సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అతి వేగంగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. అంబులెన్స్ వచ్చేలోపు, అలాగే అంబులెన్స్‌లో కూడా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ స్వయంగా ఫస్ట్ ఎయిడ్ చికిత్స అందించడం విశేషం.
గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలింపువయోవృద్ధుడిని తక్షణమే ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ గారికి ఫోన్ ద్వారా పూర్తి ఆరోగ్య వివరాలు తెలియజేశారు.

**సూపరింటెండెంట్ అలర్ట్**
డాక్టర్ నరేందర్ గారు వెంటనే స్పందించి ఆస్పత్రి సిబ్బందిని అలర్ట్ చేశారు. వారి టీమ్ డాక్టర్లతో సమన్వయం చేసుకుని వయోవృద్ధుడికి తక్షణం మెరుగైన వైద్యం అందించారు.
ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.



**పోలీస్ శాఖకు సమాచారం**
వయోవృద్ధుడు ఎక్కడి నుంచి వచ్చాడు, కుటుంబ సభ్యులు ఎవరు అనే విషయాలపై తెలుసుకునేందుకు పోలీస్ డిపార్ట్మెంట్‌కు సమాచారం ఇచ్చి, ఆస్పత్రి సిబ్బందితో కలిసి వివరాలు సేకరించే ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

**ప్రజల ప్రశంసలు**
గతంలో కూడా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాని , ఆయా సందర్భాల్లో అనారోగ్య కారణాలవల్ల ఇబ్బంది పడుతున్న వారికి గాని , తన వంతుగా సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందించేవారు... ఇలా విధి నిర్వహణతో పాటు మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ చర్యపై ప్రజలు, వైద్య వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి.
“ఇలాంటి అధికారులే సమాజానికి ఆదర్శం” అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పోస్టుమాస్టర్ చేతివాటం

- **సస్పెండ్ చేసిన అధికారులు**

**టీ మీడియా ,డిసెంబర్ 4, తిమ్మాపూర్ :**
పోస్టల్ శాఖలో అసలే అకౌంట్లు అంతంత మాత్రంగా ఉంటాయి. ఎక్కువగా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలే ఇందులో పొదుపు చేస్తుంటారు. కొంతమంది నిర్వాకం మూలంగా ఆ శాఖకు మచ్చ తెస్తోంది. వివరాల్లోకి వెళితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పర్లపల్లి శాఖ పోస్ట్ మాస్టర్ ప్రతి నెల ఖాతాదారులు ఇచ్చిన నగదును కేవలం పుస్తకంలో రాసి, వారి ఆన్‌లైన్ అకౌంట్లో జమ చేయలేదు. ఆలస్యంగా గుర్తించిన ఖాతాదారులు తపాల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లగా ఇది బయటపడింది. ఆయనను సస్పెండ్ చేసిన సంబంధిత ఉన్నతాధికారులు ఖాతాదారుల అకౌంట్లను పరిశీలిస్తూ వెంటవెంటనే డబ్బులను జమ చేస్తున్నారు.

### వ్యవహారం బయటపడిందిలా

గ్రామస్థులు కొంతమంది ప్రతి నెలా తపాలా శాఖ కార్యాలయం వద్దకు వెళ్లి పోస్ట్ మాస్టర్ సత్యం ద్వారా అకౌంట్లో నగదును జమ చేసేవారు. పోస్ట్‌మాస్టర్ ఖాతా పుస్తకంలో రాయడంతోపాటు ప్రభుత్వం కేటాయించిన ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అప్పుడు సంబంధిత ఖాతాదారుల ఫోన్‌కు జమ అయినట్లు మెసేజ్? వస్తుంది. ఖాతాకు ఫోన్ నంబరు అనుసంధానం చేయకపోతే ఆ మెసేజ్? కూడా రాదు.




**ఆరునెలలుగా మేసేజ్‌లు రాకపోవడంతో**
2025 మే నెల నుంచి ఆ అధికారి ప్రజలు ఇచ్చిన డబ్బులు ఆన్‌లైన్ చేయకుండా కేవలం ఖాతా పుస్తకాలలో రాసి ఇచ్చేవారు. ఆరు నెలలుగా మేసేజ్?లు రాకపోవడంతో కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా యంత్రాంగం సదరు అధికారి వద్దకు వచ్చి ఆరా తీయగా రూ.3,16,000తో పాటు డిపాజిటర్ల ఓచర్లు లభ్యమయ్యాయి.ఆన్‌లైన్ ఎందుకు చేయలేదని సదరు ఉద్యోగిని ప్రశ్నించగా, పని ఒత్తిడి కారణంగా చేయలేదని సమాధానమివ్వడంతో అతడిని సస్పెండ్ చేసి, ఆ నగదును తపాలా శాఖలో డిపాజిట్ చేశారు. అనంతరం గ్రామంలో అందరూ అకౌంట్ ?బుక్?లను తీసుకురావాలని చాటింపు వేశారు. వాటిని పరిశీలిస్తూ వాటి ఆధారంగా ఆన్‌లైన్‌లో నగదు జమ చేస్తున్నారు.

# బాయ్‌కాట్



**నేను రియాక్ట్ అయ్యా, మీరేందుకు కాలేదు**

## హరీశ్‌రావు నిర్ణయమా బీఆర్ఎస్ నిర్ణయమా?

- **తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**టీ మీడియా,జనవరి 4,సూర్యాపేట :**
పాలమూరు-రంగారెడ్డి విషయంలో అసెంబ్లీలో ప్రభుత్వం అడ్డగోలు అబద్ధాలు చెప్పిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు, అప్పర్? భద్రకు జాతీయ హోదాను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలని అన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కృష్ణానది నీళ్ల అంశంపై చర్చించాలన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన సమావేశంలో కవిత మాట్లాడారు.పాలమూరు-రంగారెడ్డి, నారాయణ్?పేట్?-కొడంగల్?కు 77.5 టీఎంసీలు కేటాయిస్తే, 40 టీఎంసీలకే ఎందుకు అంగీకరించారని కవిత ప్రశ్నించారు. పాలమూరు ప్రజలకు రేవంత్?రెడ్డి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలు క్షమించరని హెచ్చరించారు. హరీశ్?రావును తిడితే సభను వాయిదా వేసుకొని వెళ్లిపోవటం బీఆర్?ఎస్? డ్రామా అని ధ్వజమెత్తారు. బీఆర్?ఎస్? బాయ్?కాట్? హరీశ్?రావు నిర్ణయమా? బీఆర్ఎస్? పెద్దల నిర్ణయమా అని గట్టిగా ప్రశ్నించారు. కేసీఆర్?, కేటీఆర్? నిర్ణయమైతే చరిత్రలో క్షమించరాని తప్పు చేసినట్లేనని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడే అవకాశం వదిలి బయట సభలు పెట్టి ప్రజలకు ఏమి వివరిస్తారని విమర్శించారు. తెలంగాణకు 3 శాతం నీళ్ల వాటా తగ్గించే ఒప్పందంపై హరీశ్? రావు సంతకం చేశారా? లేదా అని అడిగారు.

**నేను రియాక్ట్ అయ్యా, మీరేందుకు కాలేదు**
అలాగే జూరాల నుంచి శ్రీశైలంకు ఇన్? టేక్? పాయింట్?ను ఎందుకు మార్చారో సమాధానం చెప్పాలని కల్వకుంట్ల కవిత కోరారు. కేసీఆర్?ను టెర్రరిస్ట్?తో పోల్చితే నేనే రియాక్ట్? అయ్యాను, బీఆర్?ఎస్? నుంచి ఎవరూ ఎందుకు స్పందించలేదన్నారు. సూర్యాపేటలో జగదీశ్?రెడ్డి అనుచరులు ఆలయాలను, చెరువులను కూడా వదలలేదని ఆరోపించారు. అడ్డగోలుగా అవినీతి చేసిన వారిపై నేను మాట్లాడుతూనే ఉంటానని హెచ్చరించారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలకు పోలీసుల వార్నింగ్

- **ఇకపై అలా చేస్తే తాటతీసుడే**

**టీ మీడియా ,డిసెంబర్ 4, హైదరాబాద్:**
సిద్ధిపేట కమిషనరేట్ పరిధిలోని గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఇటీవల నమోదైన ఓహత్య కేసుకి సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పీఎస్ఏఆర్ఏ నియంత్రణాధికారి కీలక ప్రకటన వెలువరించారు. రంజిత్ పాండే అలియాస్ రంజిత్ రాయ్, రితేష్ కుమార్ రాయ్ లియాస్ రితేష్ రాయ్ అనే ఇద్దరు సెక్యూరిటీ గార్డులు నిందితులుగా తేలారు. వీరు మేడ్చల్ఉమల్కాజ్‌గిరి జిల్లాలోని కుతుబుల్లాపూర్‌లో పనిచేస్తున్న సంపద ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఏజెన్సీలో ఉద్యోగులుగా ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అయితే సంబంధిత ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ చెల్లుబాటు అయ్యే పీఎస్ఏఆర్ఏ లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. దీంతో ఆ ఏజెన్సీ యజమానిపై ఎఫ్ ఐ ఆర్ నెం. 1994/2025, సెక్షన్ 223 , అలాగే ౹ాూా= చట్టంఉ2005 లోని సెక్షన్ 20 చదివి 22 ప్రకారం కేసు నమోదు చేసినట్లు నియంత్రణాధికారి తెలిపారు. అలాగే రాష్ట్రంలో పలు ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు చెల్లుబాటు అయ్యే పీఎస్ఏఆర్ఏ లైసెన్స్ లేకుండానే సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లను నియమించి పనిచేస్తున్నట్లు కూడా గుర్తించినట్టు తెలిపారు.పి ఎస్ ఎ ఆర్ చట్టంఉ2005 లోని సెక్షన్ 20 ప్రకారం పీఎస్ఏఆర్ఏ లైసెన్స్ లేకుండా సెక్యూరిటీ గార్డులు లేదా సూపర్వైజర్లను నియమిస్తే, ఆ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ యజమానికి గరిష్ఠంగా ఏడాది వరకు జైలు శిక్ష లేదా రూ.25,000 వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. పీఎస్ఏఆర్ఏ లైసెన్స్ కోసం దరఖాస్తులు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా షషష.జూాయిఖతీఖ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో సమర్పించాలని సూచించారు. పీఎస్ఏఆర్ఏ లైసెన్స్ పొందిన ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు కింది నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.పోలీసుల ద్వారా వ్యక్తిత్వం, గతచరిత్ర (వెరిఫికేషన్) పూర్తయిన అనంతరమే సెక్యూరిటీ గార్డులను నియమించాలి.సెక్యూరిటీ గార్డుల ఆధార్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/రేషన్ కార్డు వంటి గుర్తింపు పత్రాల వివరాలు సేకరించాలి.18 నుంచి 65 ఏళ్ల మధ్య వయస్సు గల వారినే సెక్యూరిటీ గార్డులుగా నియమించాలి.కనీసం రెండేళ్ల జైలు శిక్షకు గురయ్యే నేరాల్లో శిక్ష అనుభవించిన లేదా క్రిమినల్ చరిత్ర ఉన్నవారిని సెక్యూరిటీ గార్డులుగా నియమించరాదు.పీఎస్ఏఆర్ఏ చట్టం ప్రకారం నిర్దేశిత శిక్షణను సెక్యూరిటీ గార్డులు తప్పనిసరిగా పొందాలి.పీఎస్ఏఆర్ఏ లైసెన్స్ లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు తక్షణమే పీఎస్ఏఆర్ఏ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా లైసెన్స్ పొందాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల డైరెక్టర్/యజమాని/భాగస్వాములపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ అడిషనల్ డీజీపీ (ఇంటెలిజెన్స్) హెచ్చరించారు.

